## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవి ఫీడర్ లైన్ పనులు జరుగుతున్న కారణంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పి. మహేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్స్ కాలనీ, ఇస్లాంపురం ప్రాంతాల్లో ఉదయం 7గంల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

### డిజిటల్ యంత్రాల వినియోగంపై అవగాహన

కొండమల్లేపల్లి : విద్యుత్ బిల్లులకు సంబంధించి నూతన డిజిటల్ యంత్రాల వినియోగంపై ఉద్యోగులకు డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులోని విష్ణు కాంప్లెక్స్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన డిజిటల్ యంత్రాల వినియోగం, పనితీరుపై అవగాహన కల్పించారు. విద్యుత్ బిల్లులు సకాలంలో వసూలు చేయాలని, పెండింగ్ ఉండకుండా చూసుకోవాలన్నారు. సకాలంలో బిల్లులు వసూలు చేస్తేనే ప్రతి నెల 1వ తేదీన జీతాలు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో దేవరకొండ, నాంపల్లి, ఏడీఈలు సైదులు, సాగర్‌రెడ్డి, దేవరకొండ డివిజన్‌లోని పది మండలాల ఏఈలు, లైన్‌మన్లు, బిల్లింగ్ చేసే జూనియర్ లైన్‌మన్లు, విద్యుత్ ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ


ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేస్తున్న పీడీ రాజ్‌కుమార్

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా శనివారం హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతల ప్రకారం నిర్మించుకోవాలన్నారు. మండలంలో అర్హులైన వారందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రామనరసింహారెడ్డి, ఏఈ జ్యోతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, ఎరుకల వెంకన్న, నరేష్, గడ్డం పురుషోత్తం రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, కార్యదర్శి ఖాసీం, సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

దేవరకొండ : నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రాలతో పాటు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకోవాలని కోరారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమష్టి కృషితో ఆరు దశాబ్దాల కల సాకారమైనట్లు ఆయన గుర్తు చేశారు.

# ముమ్మరంగా నాలాల్లో పూడికతీత

- వర్షాకాల నేపథ్యంలో మున్సిపల్ అధికారుల ముందస్తు చర్యలు
- రూ.30లక్షల నిధులు కేటాయింపు

మిర్యాలగూడ టౌన్ : వర్షాకాలంలో నాలాల్లో నీరు సాఫీగా వెళ్లేందుకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ పనులు అధికారుల పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మున్సి పాలిటీ పరిధిలో ప్రధానంగా వరద కాల్వలు బంగారు గడ్డ, హనుమాన్ పేట ప్రాంతాల్లో ఉన్నాయి. బంగారుగడ్డ, హనుమాన్ పేటల నుంచి ఈ వరద కాలువ వెళ్తున్నాయి. ఈ రెండు ప్రధాన వరద కాలువలకు పొడవు సుమారు 13 కిలోమీటర్లు ఉంటుంది. ఈ నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, పూడిక తొలగించడం పనులు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అయితే మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట ప్రధాన కాలువ(నాలా) హనుమాన్‌పేట, ముత్తిరెడ్డికుంట, రెడ్డికాలనీ, వినోభనగర్, సుందర్‌నగర్, గాంధీనగర్, హౌసింగ్ బోర్డుల నుంచి హౌజింగ్‌బోర్డు చిన్న చెరువులో మురుగునీరు కలుస్తుంది. అదే విధంగా బంగారు గడ్డ వరద కాలువ నందిపాడు, సీతారాంపురం, రాంనగర్, షాబునగర్, బంగారుగడ్డ, తాళ్లగడ్డల నుంచి వెళ్లి హౌసింగ్‌బోర్డులోని చిన్న చెరువులోకి చేరుకుంటుంది.

**యంత్రాలతో సిల్ట్ తొలగింపు**

మున్సిపాలిటీలోని బంగారుగడ్డ, హనుమాన్‌పేటలలో వరద కాలువలలో సిల్ట్‌ను తొలగించేందుకు అధికారులు యంత్రాలను వాడటంతో పాటు అవసరమైన చోట కార్మికులతో సిల్ట్‌ను తీయిస్తున్నారు. వర్షాభావా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. అయితే వరదకాలువాల్లో నిండిన వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించనున్నారు. అయితే ఈ ప్రధాన నాలాల పూడికతీతకు మొదటి విడతలో రూ.15లక్షలు, రెండవ విడతలో మరో రూ.15లక్షల నిధులు మున్సిపాలిటీ కేటాయించింది.


ప్రధాన నాలాలో పూడిక తీస్తున్న జేసీబీ

**ఓపెన్ డ్రెయినేజీలోకే వ్యర్థాలు**

బంగారుగడ్డ, హనుమాన్‌పేట ప్రధాన డ్రైయినేజీల వెంట ఉన్న గృహాలు, షాపులు, ఫంక్షన్‌హాల్స్ సొంతంగా మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులు నిర్మించకుండా నేరుగా వ్యర్థాలు ఓపెన్ డ్రైయినేజీలోకి వదలడంతో చుట్టూ పక్కల ప్రజలకు ఇబ్బందిగా మారింది. దుర్వాసనతో తట్టుకోలేకపోతున్నారు. అదే విధంగా పూడికతీత పనులను చేపట్టేందుకు వెళ్లిన సిబ్బంది కూడా తట్టుకోలేకపోతున్నారు. గతంలో ప్రధాన నాలాలపై ఉన్న గృహాలకు సెప్టిక్ ట్యాంకులు నిర్మించుకోవాలని సూచించినప్పటికీ పట్టించుకోలేదు. ఒక వైపు ఈ నాలాల్లో గృహాల వ్యర్థాలే కాకుండా ఫంక్షన్‌హాల్స్ కూడా ఆ నాలాలపైనే నిర్మాణాలను చేపట్టి నేరుగా మరుగుదొడ్డి వ్యర్థాలు నాలాల్లోకి వదలడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎలాంటి ఫలితాలు లేకుండా పోతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఈ నాలాల్లో కంప చెట్లు, పిచ్చిమొక్కలు, ఇసుక దిబ్బలు, మట్టిదిబ్బ మరింత పెరిగిపోవడంతో ఖర్చు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనలు వేయడంతో పాటు ప్రకద్బంగా ప్రణాళికను సిద్దం చేశారు.

**నోటీసులు జారీ చేస్తాం**

మున్సిపాలిటీలోని ఎగువ ప్రాంతాల్లో వర్షాలు పడితే కొన్ని ప్రాంతాల్లో రాళ్లు, ఇతర వస్తువులు వచ్చి చేరడంతో ప్రవాహానికి అటంకం కలుగుతుంది. దీంతో ముందస్తు ప్రణాళికతో పూడీకతీత పనులు చేపడుతున్నాం. అదే విధంగా ఓపెన్ నాలాలోకి సెప్టిక్ ట్యాంక్ పైపులు కలిపిన వారికి నోటీసులు జారీ చేస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం, ఎక్కడైన సమస్యలు ఏర్పడితే వెంటనే ఫిర్యాదు చేయండి.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడ

# రైతు, మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


డిండి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్


దేవరకొండ : రిటైర్డ్ ఉద్యోగి ఆర్‌ఎస్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : రైతు, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చెర్కుపల్లిలో పార్టీ మండల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో డిండి ఎత్తిపోతల పథకం పనులకు నిధులు విడుదల చేయడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి నీటిని తరలించేందుకు రూ.1800 కోట్లు విడుదల చేసిందన్నారు. దేవరకొండ నియోజకవర్గ అబివృద్ధికి నిరంతరం పనిచేస్తూ అవసరమైన నిధులు తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నిసార్లైనా కలుస్తానన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు సాయికుమార్, దామోదర్‌రెడ్డి, రేఖ్యా నాయక్ , లాలూనాయక్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

**అంకితభావంతో పని చేసినప్పుడే గుర్తింపు**

దేవరకొండ : అంకిత భావంతో పని చేసినప్పుడే ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఆర్ఎస్ రావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఎస్ రావు దంపతులను సన్మానించి మాట్లాడారు. 35ఏళ్లుగా ఎలాంటి రిమార్క్ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు నిత్యం పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఎం సైదులు, నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, కొండ్ర శ్రీశైలం యాదవ్, పున్న వెంకటేశ్వర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


మాడుగులపల్లి : కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

మాడుగులపల్లి : మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన బుక్కలి సైదమ్మ ఇటీవల మృతిచెందారు. దీంతో గ్రామ ప్రజలు శనివారం సైదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామస్తులందరూ సేకరించిన రూ.21వేలను ఆర్థిక సాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, నాంపల్లి జగన్, కేసాని శ్రీను, సైదులు, టోని, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : పట్టణానికి చెందిన బూషిపాక బాలయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. 'డిండి యువత చేయూత' ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంగా రూ. 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, ఖయ్యూం, గోవర్ధన్, అంజి పాల్గొన్నారు.


డిండి : ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత సభ్యులు

# ప్రజాపాలనలో విద్య, వైద్యానికి ప్రాధాన్యం

- నిడమనూరులో పీహెచ్‌సీని ప్రారంభించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి


నిడమనూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


త్రిపురారం : ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నిడమనూరు : కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి ప్రాధాన్యమిస్తుందన్నారు. కొత్త ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. కొత్త ఆస్పత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. వారం, పది రోజుల్లో ఆస్పత్రి కావాల్సిన మౌలిక సదుపాయాల్లో కల్పనలో భాగంగా బెడ్లు, ఫర్నిచర్, పరికరాలు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో ఆసత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ప్రతి ప్రభుత్వం పథకాలను కొనసాగించాల్సిందేనన్నారు. ఆస్రతి ఆవరణలో మొక్కలు నాటారు. డీఎంహెచ్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ నిడమనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 24గంటల వైద్యసేవలు, ప్రసవాల సంఖ్య పెంచాలని, టీకాలు, మహిళా ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే ఉపాధి నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన పార్వతీపురం పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. నిడమనూరు పాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్వహణ లోపాలతోనే శిథిలమైందని డీఎంహెచ్ఓకు కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి ఆస్పత్రి నిర్మాణానికి నిధులకు ఎమ్మెల్యే ఎంతో శ్రమపడాల్సి వచ్చిందని డీఎం హెచ్ఓ దృష్టికి తీసుకవచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, నాయకులు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసీల్దారు కృష్ణయ్య, ఎంపీడీఓ నరేందర్, పీఆర్ ఏఈ సాయిప్రసాద్, ఎంపీఓ సాయినాథ్, ఆర్ఐ సందీప్, రాజీరెడ్డి, వెంకట్రాహుల్, వల్లభారెడ్డి, వెంకట్ బాబు, మధు, పాల్గొన్నారు.

**'నాకు ఇంకా టైముంది'**

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బీపీ చెక్ చేయించుకున్నారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డికి 145/ 128 గా ఉంది. అనంతరం డాక్టర్ రమ్య ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి చెక్ చేయగా 123/ 83 గా ఉంది.. దీంతో బీపీ సాధారణంగా ఉండటంతో ఎమ్మెల్యే వయస్సు రీత్యా 'నాకు ఇంకా టైముంది' అని అందరిని నవ్వించారు. అనంరతం పీహెచ్‌సీ సిబ్బంది ఎమ్మెల్యేతో ఫొటో దిగారు.


బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్యే

**కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజలకు విశ్వాసం**

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ప్రజకు విశ్వాసం ఉంటుందని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యాప్తంగా గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 87 చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, ఆర్ఐ సైదులు, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, రవి, వెంకట్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్, రవి కుమార్, సైదులు,పాల్గొన్నారు.

# ఎస్టీ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

త్రిపురారం : మండల కేంద్రంలో అడవిదేవులపల్లి రోడ్డులోని రాజీవ్ కాలనీలో ఉన్న ఎస్టీ (గిరిజన సంక్షేమ) మినీ గురుకులంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రవేశాల కోసం గిరిజన బాలికల నుంచి ఆ శాఖ సమన్వయ కర్త బలరాం నాయక్ ఆదేశానుసారం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం భారతీ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఒకటో తరగతిలో 30 సీట్లు, రెండో తరగతిలో 14 సీట్లు, మూడో తరగతిలో 06 సీట్లు, నాలుగో తరగతిలో 04 సీట్లు, ఐదో తరగతిలో 10 సీట్లు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జూన్ 6వ తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు సంబధిత ధ్రువపత్రాలల్లో పాఠశాలలో సమర్పించాలన్నారు. విద్యార్థుల ఎంపికలో సొంత మండల విద్యార్థులకు ప్రాధ్యాం ఉంటుందని, జూన్ 9న లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 10న పాఠశాలలో నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచుతామన్నారు. పూర్తి వివరాలకు 9491030267 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

పెద్దవూర : మండలంలోని మినీ గురుకులం గిరిజన బాలికల పాఠశాల పెద్దవూరలో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఇ సిలబస్‌తో అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రశీలారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఒకటో తరగతి నుంచి ఐదో తరగతిలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం అర్హులైన సంబంధిత మండలాలకు చెందిన గిరిజన బాలిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒకటో తరగతిలో 30, రెండో తరగతిలో 18, మూడో తరగతిలో 9, నాల్గావ తరగతిలో 8, ఐదో తరగతిలో 5 బ్యాక్ లాగ్ సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఎంపికలో సొంత మండలానికి చెందిన వారికి ప్రాధన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

**జూన్ 6 అడ్మిషన్లకు ఆఖరి గడువు**

నాగార్జునసాగర్ : మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ కళాశాల(పురుషులు)లో మొదటి ఏడాదిలో ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థులు ఈనెల 6వ తేదీ లోగా తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. మాధవిలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ జూన్ 6వరకు కొనసాగుతుందని తెలిపారు. వివరాలకు 8801521626, 8179665589ను సంప్రదించాలని కోరారు.

### పాఠశాలను నిర్మించాలని ఆర్డీఓకు వినతి

దేవరకొండ : పట్టణంలోని రెండో వార్డులో గతంలో కొనసాగిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునర్నిర్మించాలని కోరుతూ స్థానికులు పలువురు శనివారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పొట్ట ప్రభు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 1972లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం శిథిలమై మూతబడిన పాఠశాల భవనాన్ని నూతనంగా నిర్మించాలని ఆయన కోరారు. అధికారులు పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో భూషరాజు రాములు, చాట్ల లింగం, అరుణ్, సైదులు, తదితరులున్నారు.


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

### జూన్ 3నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

నిడమనూరు : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం భూ భారతి–2025పై రెవెన్యూ సదస్సులను నిడమనూరు మండలంలో 3వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. ఈ నెల 3న బొకమంతలపహాడ్, 4న వేంపాడు, 5న సూరేపల్లి, 6న గుంటిపల్లి, 9 ఊట్కూర్, 10 శాఖాపురం, 11 మారుపాక. 12 వెనిగండ్ల, 13 రేగులగడ్డ, 16 ఎర్రబెల్లి, 17 తుమ్మడం, 18 వల్లాభపురం, 19 ముప్పారం, 20 నిడమనూరులో రెవెన్యూ సదస్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక్క టీమ్, నాయబ్ తహసీల్దార్ మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో మరో టీమ్ ఏర్పాటు చేశారు. పది మంది రెవెన్యూ ఉద్యోగులు ఒక్కో గ్రామంలో పూర్తిగా ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించనున్నారు.

### జూనియర్ లెక్చరర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలి

నల్లగొండ : జూనియల్ లెక్చరర్లకు రెండవ వార్షికోత్సవ ఇంక్రిమెంట్ మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం నల్లగొండలోని కేపీఎం కళాశాలలో కొనసాగుతున్న స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో అధ్యాపకులు నిరసన తెలిపారు. 2023లో రెగ్యులరైన జూనియర్ లెక్చరర్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో టీజీజేఎల్ఎం సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రజినీకాంత్, లింగమూర్తి, కృష్ణ, వెంకటాచారి, భాస్కర్, అనిత, విజయభారతి, గౌసియా, శ్వేత, పరశురాం, రవి తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన


మాట్లాడుతున్న ట్రైనీ ఎస్ఐ చిరంజీవి

కొండమల్లేపల్లి : పౌర చట్టాలపై కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని బీసీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ప్రజలకు పౌర హక్కులపై శనివారం తహసీల్దార్ నరేందర్, ట్రైనీ ఎస్ఐ చిరంజీవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హక్కులకు కలిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేత


అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేస్తున్న సీడీపీఓ రేఖల మమత

మిర్యాలగూడ టౌన్ : అర్బన్ సీడీపీఓ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు శనివారం సీడీపీఓ రేఖలమ మమత సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ముందస్తు పాఠశాల విద్య ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 2నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు టీచర్లు, ఆయాలు విధిగా హాజరుకావాలని కోరారు. ప్రాజెక్టు పరిధిలో 211 అంగన్‌వాడీ కేంద్రాలుండగా గత విద్యా సంవత్సరంలో 70 అంగన్‌వాడీ కేంద్రాలకు మెటీరీయల్ రాగా, రెండవ విడతలో 65 అంగన్‌వాడీ కేంద్రాలకు రాగా మిగిలిన 76 కేంద్రాలు మూడవ విడతలో రానున్నాయని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ యుటూయ్యబ్ బోధన పరికరరాలు, రౌండ్ టెబుల్, ప్లే మ్యాట్, టెబుల్స్, బుక్ షెల్పులు అందజేసినట్లు తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌ను సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ల వారిగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా వాత్సల్య పథకానికి 10 మందికి అవకాశం ఉందని, తల్లిదండ్రులు కొల్పోయిన వారి పిల్లలకు మంచి అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, పద్మ, జూనియర్ అసిస్టెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకం ప్రమాదకరం


త్రిపురారంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

త్రిపురారం : పొగాకు ఉత్పత్తుల వాడకం అత్యంత ప్రమాదకరమని, పొగాకు వాడకాన్ని మాని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ సూచించారు. శనివారం త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొగాకుతో కలిగి దుష్ప్రభావాలపై డాక్టర్ సంజయ్ ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. యువత పొగాకు ఉత్పత్తులకు బానిసై చక్కటి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. పొగాకు వాడకంతో పలు రకాల క్యాన్సర్లు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకయ్య, సూపర్‌వైజర్ కె.కమలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ నళిని కాంత్, వైద్య సిబ్బంది యాదమ్మ, నాగలక్ష్మి, ధనలక్ష్మి, రాములమ్మ, వీణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయ విధానంతో అధిక లాభాలు


మిర్యాలగూడ : రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు


హాలియా : మాట్లాడుతున్న కంపాసాగర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫెసర్ శ్రీ రమ్య


గుర్రంపోడు : వట్టికోడులో మాట్లాడుతున్న ఏఓ మాధవరెడ్డి

మిర్యాలగూడ : సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితో పాటు కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటికోళ్లు, పశువులు, చేపల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని కేవీకే, గడ్డిపల్లి సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ అన్నారు. మండలంలోని జప్తివీరప్పగూడెంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రైతుల వద్దకే శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌తో పాటు పలువురు వానాకాలంలో అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల ఎరువుల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతిక పరి/జ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నేరుగా విత్తే వరిసాగు గురించి వివరించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంభించి అధిక దిగుబడి సాధించాలన్నారు. అదేవింగా రైతులు హానికరమైన రసాయనాలతో కాకుండా సేంద్రియ వ్యవసాయం చేసినట్లయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్.రామకృష్ణమూర్తి, యామిని, షఫీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు కొనుగోలు రశీదులు అందించాలి**

విత్తనాల, ఎరువుల దుకాణదారులు తప్పకుండా కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని ఇంటర్నల్ స్క్వేర్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కిసాన్ సీడ్స్, రైతు మిత్ర సీడ్స్, పట్టణంలోని విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు దుకాణాల్లో ధరల పట్టికను, స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని విధిగా నిర్వహించాలన్నారు. ఆయనతో పాటు ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్ ఉన్నారు.

హాలియా : రైతులు లాభాలు పొందేందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పాలిటెక్నిక్ కంపాసాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీ రమ్య, స్వాతి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెంలో నిర్వహించిన ×రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు౯ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సస్యరక్షణలో రసాయన, పురుగుల మందులను అవసరం మేరకే వాడాలన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. విత్తనాలు, పురుగు మందుల రశీదులు పంట పూర్తియ్యేలా భద్రం చేయాలని సూచించారు. అనంతరం రైతులకు సేంద్రియ వ్యవసాయం, సాగునీటి ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, పచ్చిరొట్టె పైర్లు, అపరాల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏడీఓ సరిత, ఏఈఓ విజయ్, మాజీ ఎంపీటీసీ రావుల రాంబాబు, రైతుల ఉన్నారు.

**పంట మార్పిడితోనే అధిక దిగుబడులు**

గుర్రంపోడు : రైతులు ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేయడంతో భూసారం తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వట్టికోడు గ్రామంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో అత్యధికంగా పత్తి సాగు చేస్తున్నారని, పత్తికి ప్రత్యామ్నాయంగా మద్దతు ధర ఎక్కువగా ఉన్న అపరాల పంటలు సాగు చేసుకోవాలన్నారు. కందికి రూ.8000, పెసలుకు రూ.8760 మద్దతు ధర ఉందని, రైతులు ఈ పంటల సాగు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.